## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అందజేస్తున్న ఎస్ఐ రవిగౌడ్

**దౌల్తాబాద్,ఆగస్టు 16,ప్రభాతవార్త:** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు దౌల్తాబాద్ ఎస్ఐ రవిగౌడ్ శుక్రవారంరోజు అందించారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... బాలంపేట్ గ్రామానికి చెందిన కావాలి లక్ష్మి, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అన్వర్‌పాషా అనే ఇద్దరు వ్యక్తులకు సంబంధించినటువంటి మొబైల్ ఫోన్లు పోయినట్లు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,ఆ ఇద్దరు వ్యక్తులు యొక్క ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని ఎస్సై తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## వాజ్‌పాయికి ఘన నివాళి



మేడ్చల్‌లో వాజ్‌పాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయి వర్ధంతిని మేడ్చల్‌లో బిజెపి మండల అధ్యక్షుడు అంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ దాస్, శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు రాజు, సర్వేశ్వర్‌రెడ్డి, శ్రీశైలం, నాయకులు అర్జున్, రాఘవరెడ్డి, మహేష్, వంశీధర్‌రెడ్డి, విశ్వజిత్, పురుశోత్తం, నర్సింగ్‌రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అలీఖాన్‌ను సన్మానిస్తున్న మన్సూర్ అలీఖాన్

### ఎమ్మెల్సీలుగా కోదండరాం, అలీఖాన్
# ప్రమాణస్వీకారం
### ప్రముఖుల శుభాకాంక్షలు

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్‌లో న్యూస్ ఎడిటర్ అమీర్ అలీఖాన్‌లు ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఎన్నికైనా కోదండరాం, అలీఖాన్‌లతో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కాగా, ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ... తాను ఎమ్మెల్సీ కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ తనకు పదవి కాదని సేవ అని పేర్కొన్నారు. అమరుల ఆకాంక్షలు నెరవేర్చడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అందరం కలిసి పనిచేయడం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. తనకు చేతనైన కాడికి ఉద్యమ ఆకాంక్షలు నేరవేర్చేందుకు పనిచేస్తానని అన్నారు ప్రొఫెసర్ కోదండరాం. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన సీఎస్ఆర్ ఉర్దూ సీనియర్ జర్నలిస్టు మన్సూర్ అలీఖాన్ ఆనందం వ్యక్తం చేస్తూ ఎడిటర్ అలీఖాన్‌నకు ఎమ్మెల్సీ పదవి గవర్నర్ కోటా కిందప్రభుత్వం కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సమాజ హితం కోసం అక్షర ఉద్యమం చేపడుతున్న అమీర్ అలీఖాన్‌కు ఈ పదవీ రావడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా విద్యావంతుల వేదిక సీనియర్ నేత డిజే శ్రీనివాస్ అదేవిధంగా మొగిలిగిద్ద సామాజిక సేవకుడు శ్యాంసుందర్ కూడా ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం చేయడం పట్ల హర్షం ప్రకటించి శుభాభినందనలు తెలిపారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా కోదండరాంను నియమించాలి
### టిజెఎస్ తాండూరు ఇంచార్జీ సాంబూరు సోమశేఖర్



కొదండరాంను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సోమశేఖర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రో.కోదండరాంను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించడంతో శుక్రవారం ఆయన శాసనమండలిలో ప్రమాణాస్వీకారం చేయడం పట్ల తాండూరు జనసమితి ఇంచార్జీ సాంబూరు సోమశేఖ ర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిజెఎసి అధ్యక్షుడిగా స్వరాష్ట్ర ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించి స్వరాష్ట్ర కల సాకారంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ,ఉద్యమ శక్తి కోదండరాం అని గత ప్రభుత్వం ఆయనను విస్మరించి ,అవమానించింది.ఇప్పటి ప్రభుత్వం ఆయనను గౌరవించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందని అని పదవీ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చే సాధనం అని ఆయన శాసనమండలిలో ప్రభుత్వంలో నిరుద్యోగ, విద్యార్థి,కర్షక, కార్మిక,యువజన గొంతుకగా మారతా దాని వారి సమస్యల పరిష్కారం దిశగా ఆయన కృషి చేస్తారని తెలంగాణలో అన్ని రంగాలపై ఆయనకు అవగాహన ఉందని ముఖ్యంగా విద్యా రంగంపై ఆయనకు సంపూర్ణ అవగాహన ఉన్న కారణంగా ప్రొ కోదండరాం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నియమించి రాష్ట్రంలో విద్యా సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## నటరాజ్‌యాదయ్య సేవలకు గుర్తింపు



సేవా పురస్కారం అందుకుంటున్న నటరాజ్‌యాదయ్యగుప్త

**ఆమనగల్లు, ఆగస్టు16, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన నటరాజ్‌యాదయ్యగుప్తకు జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ సేవా పురస్కారం అందించింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం, జ్ఞాపికను అందుకున్నారు. లయన్స్‌క్లబ్ తరపున యాదయ్యగుప్త పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడమే కాకుండా 50 సంవత్సరాల నుండి తరబడిగా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్టు రంగంలో సేవలందిస్తున్నందుకు గాను సేవా పురస్కారం అందింది. హైదరాబాద్ నగరంలో నిర్వహించిన పురస్కార ప్రధానం వేడుకల్లో నిర్వహకులు నటరాజ్‌యాద య్యలక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించి మెమొంటో, ప్రశంస పత్రం అందించారు. ఈసందర్భంగా యాదయ్యగుప్త మాట్లాడుతూ సేవా పురస్కారం లభించడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సేవలందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సేవా పురస్కారంకు ఎంపిక చేసినందుకుగాను జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు పాటించని బల్దియా!

**కౌన్సిల్ ఆమోదించినా లభించని మోక్షం**
**ఉద్యోగుల నియామకం హుష్‌కాకి**
**పాలకవర్గం తీరుపై విమర్శలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదన్న చందంలా అవుట్ సోర్సింగ్ ఉద్యోగ మృతుల కుటుంబాల పరిస్థితి తయారైంది. విధి నిర్వహణలో మృతిచెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు తాండూరు బల్దియాలో న్యాయం జరుగడం లేదు. బాధిత కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని స్థానిక శాసనసభ్యుడు బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశించినా పాలకవర్గం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. వారికి న్యాయం చేసేందుకు మున్సిపల్ కౌన్సిల్‌లో ఆమోదం లభించినా మోక్షం కల్పించకపోవడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. ఎమ్మెల్యే ఆదేశాలను పాటించని పాలకవర్గంపై అధికార పార్టీ నేతలు, బాధిత కుటుంబ సభ్యులు మండి పడుతున్నారు. తాండూరు మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ కింద వివిధ విభా గాలలో విధులు నిర్వహించిన ఆరుగురు ఉద్యోగులు కొంతకాలం క్రితం చనిపోయారు. వారిలో మ్యాథరి మున్నెప్ప, దస్తమ్మ, యం.శ్రీనివాస్, కే.దస్తప్ప, ఏ.అశోక్‌కుమార్, పుష్పలత మృతిచెందినా ఆ కుటుంబాలను ఆదుకోవడంలో మున్సిపాలిటీ విఫలమైంది. వారు చనిపోయి దాదాపు ఏడాది గడిచిపోయినా పాలకవర్గం పట్టించుకోలేదు. దాంతో బాధిత కుటుంబాల తరపున పలువురు నాయకులు ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి, ఆయన సోదరుడు బీ.శ్రీనివాస్‌రెడ్డిని ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. అందుకు స్పందించిన బుయ్యని బ్రదర్స్ బాధిత కుటుంబాలకు కచ్చితంగా ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 10 రోజుల క్రితం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బాధితుల కుటుంబాలకు న్యాయం అనే అంశాన్ని ప్రస్తావించగా సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో ఆమోదం లభించడంతో మరుసటి రోజు నుంచే బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే, కౌన్సిల్‌లో ఆమోదం లభించిందన్న ఆనందం బాధిత కుటుంబాల్లో వారం రోజులకే ఆవిరైంది. ఉద్యోగంలో చేరేందుకు రోజూ మున్సిపల్ ఆఫీసుకు వచ్చిన బాధిత కుటుంబ సభ్యులకు సరైన సమాధానం లభించక పోవడంతో ఉసూరుమంటూ వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. 10 రోజులు గడుస్తున్నా వారికి ప్రయోజనం కనిపించడం లేదు. ఏదో సాకు చూపెడుతూ తిప్పి పంపిస్తున్నారు. దీంతో విసిగిపోయిన బాధిత కుటుంబీకులు మరోసారి బీ.శ్రీనివా స్‌రెడ్డిని ఆశ్రయించారు.

ఇలా ఉండగా మున్సి పాలిటీలో పనిచేస్తున్న మరో ఆరుగురు ఉద్యోగులను వివిధ కారణాల చేత సస్పెండ్ చేశారు. వారిని తిరిగి విధుల్లో చేర్చుకునే అంశం తెరపైకి వచ్చింది. దీనిపై కమిషనర్, చైర్‌పర్సన్ మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది. ఈ వ్యవహారం కూడా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు వరకూ చేరినట్లు సమాచారం. తాండూరు మున్సిపాలిటీలో తరచూ అనేక వివాదాలు తెరపైకి రావడం తలనొప్పిగా మారిందని అనుకుంటున్నారు.

# కుక్క కాటుకు సత్వర వైద్య సేవలు అందించాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



మేడ్చల్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో తనిఖీ నిర్వహిస్తున్న కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** కుక్క కాటుకు గురైన వారికి సత్వర వైద్య సేవలు అందించడంతో పాటు సీజనల్ వ్యాధులకు సక్రమమైన వైద్యం అందించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సమీకృత సలహా పరీక్ష కేంద్రం, ఆయుష్ విభాగం, ఫార్మసి, ల్యాబ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కల బారిన పడిన బాధితులకు సత్వర వైద్యం చేసి, కుక్క కాటుకు గురైన ప్రాంతాన్ని తెలుసుకుని వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారమివ్వాలని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ అధికారులు ఆ ఆ ప్రాంతాన్ని సందర్శించి వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, కోతుల భారి నుండి ప్రజలను కాపాడే బాధ్యత మనందరిదని, వీధి కుక్కల నుండి రక్షించుకోవడానికి, కుక్క కాటుకు గురైనప్పుడు ప్రాథమికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు మారుతున్న ఈ సమయంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా, ఆహారం కలుషితం కాకుండా మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాపిడ్ టెస్ట్ కిట్ల ద్వారా బ్లడ్ శాంపిల్స్ తీసుకుని పరీక్షించిన అనంతరం తీవ్రతను బట్టి జ్వర నిర్ధారణ చేసి అత్వసర వైద్య సాయం అందించాలని, డెంగ్యూ జరం వచ్చిన ప్రాంతంలో దోమల వ్యాప్తి నివారణకు ప్రతి రోజు ఫాగింగ్ చేయాలని తెలిపారు. ఆస్పత్రిలో కావాల్సిన మందులు, రాపిడ్ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రఘునాథ్ స్వామి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, అధికారులు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

# పరిధి దాటి వైద్యం చేయొద్దు

### ఆర్ఎంపీలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక



ఆర్ఎంపీ వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తమ పరిధి దాటి గ్రామీణ వైద్యులు వైద్యం చేయకూడదదని షాద్‌ణగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రైవేటు ఆర్ఎంపీ వైద్యులకు హెచ్చరించారు. కొత్తూరులో గిరిజన మైనర్ బాలిక అబార్షన్ సంఘటన నేపథ్యంలో షాద్‌నగర్ డివిజన్ వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉప అధికారిని డాక్టర్ విజయలక్ష్మితో పాటు స్థానిక ఆర్ఎంపీ వైద్యులను కొందరిని పిలిపించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్ఎంపీ వైద్యులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పేద ప్రజలకు గ్రామీణ స్థాయిలో వైద్యం అదించాలన్నారు. కానీ కొందరి చర్యల వల్ల ఆర్ఎంపీలు కూడా అభాసుపాలు కావాల్సి వస్తుందని ఇది క్షేమకరం కాదని పేర్కొన్నారు. కొత్తూరు ఘటనలో ఓ గిరిజన మైనర్ బాలికను నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్ చేయడం లాంటి సంఘటనలు సభ్య సమాజానికి తలవంపుగా ఉన్నాయని ఈ సందర్భంగా వారికి సూచించారు. గ్రామాల్లో కొంత మంది ఆర్ఎంపీ వైద్యులు తమ ఇష్టానుసారంగా వైద్యాన్ని అందిస్తున్నారని దీని వల్ల పేద ప్రజలు అమాయకులు ఎందరో ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అన్ క్వాలిఫైడ్‌లు పరిధి దాటి వైద్యం చేయకూడదని సూచించారు. ఒక వ్యవహారంలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు ఇతర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేశాడని రోగికి చికిత్స అనంతరం 70 వేల రూపాయలు వసూలు చేశారని, ఇది తన దృష్టికి రావడంతో ఇదేమని ప్రశ్నిస్తే. 50 వేలు మాత్రమే ఖర్చయ్యాయని మిగతా 20 వేలు సదరు ఆర్ఎంపీ వైద్యుడికి కమీషన్ అని చెప్పారని ఇలాంటి పద్దతులు మానుకోవాలని చెప్పారు. రేఫర్ చేసినా ఏదో కొంత నమమాత్రపు ఫీఉ తీసుకోసవాలి తప్ప ఇలా వేలాది రూపాయలు నిరుపేదల జేబుల నుంచి కొల్లగొట్టడం సరికాదని హెచ్చరించారు. తమ దృష్టికి ఇలాంటి సంఘటనలు వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పరిధి దాటి వైద్యం చేస్తే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూస్తూ ఊరుకోకూడదని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మికి ఆదేశాలు జారీ చేశారు. తెలిసి తెలియక అమాయకులు ఎందరో ఇలాంటి బారిన పడుతున్నారని అసలు నియోజకవర్గంలో ఇలాంటి వైద్యం చేస్తున్న వారిపై దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. కొత్తూరు ఘటనపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి అబార్షన్ చేసిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పేద ప్రజలను వైద్యం పేరిట దోపిడి చేస్తే సహించే ప్రసక్తి లేదని అన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు ఘటనకు ఆర్ఎంపీలకు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాస్ స్థానిక ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై సమాజంలో మార్పు రావాలి

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, సంస్థ సభ్యులు

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయి. దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి. అంతిమంగా అది మౌళిక వసతుల వైఫల్యానికి, రాజ్యవైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు, మీడియా, పొలిటికల్ లీడర్స్, వ్యక్తులు కలిసి కట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలు పంచుకోవాల్సి ఉంది. అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయని అందుకే అవినీతి పట్ల సమాజంలో భారీ మార్పు ఆవశ్యకత ఉందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నరేంద్ర పల్నాటి, కార్యదర్శి డాక్టర్ స్రవంతి, నేషనల్ ఎగ్జిక్యూటీవ్ నెంబర్ వరికుప్పల గంగాధర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు... స్వాంతత్ర్యం సిద్ధించి 78సంవత్సరాలు గడుస్తున్న దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి సమస్యను పారద్రోలడం ఎంతో కష్టమైన విషయమని అన్నారు. అవినీతిపై మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అది సమాజంలో ప్రారంభం కావా3లంటే మననుండే అది మొదలుకావాలని అన్నారు. భారతదేశానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని ఎంతో వైవిధ్యం గల ఈ ప్రాంతంలో నిస్వార్థంగా గాంధీజీ శిష్యుడు వినోభ భావే లాంటి నాయకుల భూదాన ఉద్యమం, పేద ప్రజలకు నిస్వార్థంగా ఎలాంటి అవినీతి లేని ఫలాలను అందించిన ఘటనలు గతంలో ఉన్నాయని గుర్తు చేశారు. దేశంలో ఆదర్శవంతమైన భావాలు పుట్టిన నేల ఇదన్నారు. అవినీతిని సమూలంగా నిర్మించకపోయినా వాటి నిర్మూలనకు తమ వంతు కృషి చేయడానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. మార్పు ఎప్పుడు ఒకరితోనే మొదలవుతుందని అన్నారు. అవినీతి అంటే రాజకీయాలు, ప్రభుత్వ యంత్రాంగం, ఇతర సంస్థలు అనే విమర్శలు ఉన్నప్పటికీ వాటిని ఎలా నిర్వీర్యం చేయాలనే ఆలోచన కూడా రావాలని సూచించారు. అవినీతి విషయంలో ప్రతి ఒక్కరు మారాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఒక్కరిను నిందించి చేతులు దులుపుకునే విధానానికి స్వస్తి చెప్పి అందరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని నిజాయితీ పరులైన అధికారులను ఇతర రాజకీయ నేతలను గుర్తించడం ద్వారా సమాజంలో ఎంతో కొంత మార్పుకు శ్రీకారం చుట్టినట్లు అవుతుందని వారు అన్నారు. నిజాయితీ పరులను గుర్తించి సత్కరించడంవల్ల సమాజానికి ఆదర్శవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. భోగి లాంటి వేమన యోగిగా మారిన గతకాలం మన క్ల ముందు ఒక పాఠంలా ఉందని మంచి విషయాలను ఆదర్శంగా తీసుకొని మారాల్సిన ప్రయత్నం చేయాలని బక్కని తనదైన శైలిలో సూచించారు.



ఆసుపత్రిని సీజ్ చేస్తున్న వైద్యాధికారులు

# వివాదస్పద ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో

### అక్రమ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు.. శ్రీశ్రీనివాస క్లినిక్ సీజ్
### జిల్లా వైద్యాధికారి డా.బి.వెంకటేశ్వరరావు

**కొత్తూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారి డా. బి. వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కొత్తూర్ మండల కేంద్రంలోని శ్రీశ్రీనివాస క్లినిక్ పెట్టుకున్న బిహెచ్ఎంఎస్ ఆయుర్వేదిక్ డా.వి.రంజిత్ రెండు రోజుల క్రితం గిరిజన మైనర్ బాలికకు అబర్షాన్ చేసిన కేసు విషయంలో రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, షాద్‌నగర్ డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.విజయలక్ష్మి, జిల్లా వైద్యశాఖ బృందం కలిసి శుక్రవారం క్లినిక్‌ను సీజ్ చేశారు. డాక్టర్ వి.రంజిత్‌కు గత రెండు నెలల క్రితం డివిజన్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి కూడా డా.రంజిత్‌కు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి స్పష్టం చేశారు.హోమియోపతి డాక్టర్ చదువుకున్నారో... అదే ప్రాక్టీస్ చేయాలని నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబందనలను పాటించకుండా వైద్య పరిధి దాటి ప్రాక్టీస్ చేయకూడదని నోటీసు పేర్కొనడం జరిగిందన్నారు. అతని యొక్క పరిధి దాటి గిరిజన మైనర్ బాలికకు అబార్షన్ చేయడం పట్ల ఖండిస్తూ, జిల్లా వైద్యాధికారి డా.బి.వెంకటేశ్‌రావు శ్రీశ్రీనివాస క్లినిక్‌ను సీజ్ చేస్తున్నామని వెల్లడించారు. డివిజన్‌లోని ఆర్ఎంపీ వైద్యులు, పీఎంపీ వైద్యులు ఇతర ఏ ఆసుపత్రి వైద్యాధికారైన కూడా ఇల్లీగల్ ప్రాక్టీస్ చేసినట్లయితే వారిఫై తగు కఠిన చర్యలు తీసుకుని, వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందన్నారు. రంజిత్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి అతనిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. గతంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని టీంలుగా ఏర్పాటు చేసి, ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీలు చేయించడం జరిగిందన్నారు. అలాగే ఇప్పుడు కూడా వైద్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లను, ప్రథమ చికిత్స కేంద్రాలను ఇన్స్పెక్షన్ చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతిరావు, జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కె.శ్రీనివాసులు, కొత్తూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.హరికిషన్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాస్, సిహెచ్‌వో నాగేష్, శ్రీకాంత్, నవాజ్ తదితరులు ఉన్నారు.

### బాలికకు అబార్షన్ చేసిన ఆసుపత్రి సీజ్

**శంషాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త** ఇటీవల తీవ్ర సంచలనం సృష్టించిన బాలికపై అత్యాచారానికి గర్భస్రావం చేయించిన సంఘటనలో కొత్తూరు మండలంలోని క్లినిక్‌ను వైద్యశాఖ అధికారులు సీజ్ చేశారు. శంషాబాద్ మండలంలోని ఎర్రగుంట తండాకు చెందిన 13 సంవత్సరాల బాలికపై జూకల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే నిందితుడు అత్యా చారానికి పాల్పడిన సంఘటన పాఠకులకు విధితమే. అత్యాచారానికి గురై గర్భం దాల్చిన బాలికను శ్రీ శ్రీనివాస క్లినిక్కు తీసుకువెళ్లి డాక్టర్ రంజిత్ చేతన గర్భస్రావం చేయించాడు. సంఘటనపై విచారణ జరిపిన పోలీసులు కేసు నమోదు చేయగా ఆలస్యంగా స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం ఆ క్లినిక్‌ను సీజ్ చేశారు.

## ఉత్తమ డిప్యూటీ కలెక్టర్‌గా అరుణారెడ్డికి అవార్డు



అవార్డు అందుకుంటున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణారెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బండ అరుణారెడ్డికి ఉత్తమ సేవల అవార్డు లభించింది. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటసాయినగర్‌కు చెందిన బండ అరుణారెడ్డి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవల (భూసేకరణ)కు గుర్తింపుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాకేశ్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.

## షాబాద్‌లో ఘనంగా వరలక్ష్మి వ్రతం

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలో శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో వరలక్ష్మి ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేయించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, శివరాజ్, ప్రవీణ్, ఉపాధ్యాయులు, మహిళలు ఉన్నారు.



వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

